# నేడు మరికల్‌కు ఎమ్మెల్యే రాక



**మరికల్ అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి)** ఉదయం10:30 గంటలకు మరికల్ మండలం తీలేరు పీఏసీఎస్ దగ్గర వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయం త్రం 04:00 గంటలకు మరికల్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొం టారు. కావున లబ్ధిదారులు, నాయకులు, ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు అందరూ పాల్గొని పైన తెలిపిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొని న్యూస్ కవరేజ్ చేయాలని మనవి.

## భక్తి శ్రద్ధలతో రామాలయంలో కార్తీక ఆకాశ దిపోత్సవం

## పరమశివునికి, దత్తాత్రేయునికి ప్రత్యేక అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 22(వృదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తిక దీపారాధన, ఆకాశ దిపోత్సవం వేద మంత్రో చరణాల మధ్య భక్తిశ్రద్ధలతో గురు వారం నాడు పరమశివునికి దత్తా త్రేయ స్వామికి అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరద రాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ మాసం లో కార్తీక దీపారాధన, ప్రదోష కాలంలో ఆకాశదీపంను దర్శనం చేయడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు. ఈ రామాలయంలో భక్తులకు కార్తీక దీపరాధనకు, ప్రమిదలు,వత్తులు, నువ్వుల నూనె, ఇతర పూజా ద్రవ్యాలు కూడా ప్రతిరోజు ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దీపారాధన అనంతరం ఆకాశ దీపోత్సవం నిర్వ హించి తదుపరి ప్రదక్షిణలు చేసినట్లు తెలిపారు. అనంతరం సామూహిక విష్ణు సహస్ర పారాయణ పఠనం భక్తులచే చేసినట్టు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తిరువెంగళాచార్యులు,అర్థం రవీందర్, గొల్ల రాములు విజయకుమార్, శ్రీనివాసులు, సుధాకర్ మన్నెపు రెడ్డి, రమాదేవి, శారద, బాల్‌సాగర్, పుల్లయ్య, సుజాత, యాదమ్మ, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక లారీ సీజ్

**దమ్మపేట, అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి)** తెలంగాణ మైనింగ్ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని సీజ్ చేసిన సంఘటన దమ్మపేట మండలపరిధిలోని మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు ఇసుక ర్యాంప్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మందలపల్లికి ఇసుకను రవాణా చేస్తున్న లారీని మందలపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా దమ్మపేట అడిషనల్ సబ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు .ఇసుక లారీకి ఎటువంటి అనుమతులు లేకపోవటంతో కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్టోబర్ 23, 2025: ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి, మూత్రశాలలు సరిపడా ఉండాలని, ఫ్లోరింగ్, రూఫ్, ఫర్నిచర్ తో కూడిన భోజనశాలల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిత్యం సందర్శిస్తూ ఆయా పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైసింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది.

## జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ సంస్థకు 2025 స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు

**విజయవాడ, అక్టోబర్ 23, 2025:** బ్లూ ప్లానెట్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ సంస్థ, రాష్ట్రంలో లెగసీ వ్యర్థాల శుద్ధి పనుల్లో చేసిన అద్భుత సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు 2025తో సత్కరించింది.ఈ గుర్తింపు, స్వచ్ఛ్ భారత్ మిషన్ – అర్బన్ 2.0 పరిధిలో ?123.60 కోట్ల విలువైన క్లస్టర్ ఆధారిత పునరుద్ధరణ ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేసిన జిగ్మా సంస్థ యొక్క విశిష్ట పనితీరును ప్రతిబింబిస్తుంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో అమలు చేసిన ఈ ప్రాజెక్టులు, శాస్త్రీయ బయోరిమీడియేషన్, బయోమైనింగ్, భూమి పునరుద్ధరణపై దృష్టి సారించి, దశాబ్దాల నాటి వ్యర్థాల నిల్వ స్థలాలను పునరుద్ధరించిన భూమిగా మార్చి, రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పునరుజ్జీవనానికి దోహదపడ్డాయి. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం విజయవాడలో జరిగిన ఘన కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ యం ఎ యుడి శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రాజెక్ట్ అమలులో అత్యుత్తమత జిగ్మా సాధించిన ఈ విజయము, సంస్థ యొక్క అసాధారణ ప్రాజెక్ట్ అమలు సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. సంస్థ మార్చి 2025లో తన బిడ్‌ను సమర్పించి, ఏప్రిల్ 2025లో అధికారిక ఒప్పందాలను కుదుర్చుకుంది. కార్యాచరణలో అద్భుత సమర్థతను ప్రదర్శిస్తూ, జిగ్మా మొత్తం 6 క్లస్టర్లలో పనులను చేపట్టి, 14.5 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసి, 50,000 టన్నులకుపైగా ఆర్ డి ఎఫ్ ను దేశంలోని ఐదు సిమెంట్ కర్మాగారాలకు పంపిణీ చేసింది. "స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డు 2025 అందుకోవడం మా బృందానికి గర్వకారణమైన మైలురాయిగా నిలిచిందని అన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలను సందర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ 23 అక్టోబర్ వృదయం** గండిడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో తెలంగాణ మాడల్ స్కూల్ పభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు.మోడల్ పాఠశాలలో ఆస్ట్రో ల్యాబ్ ను పరిశీలించారు. ఉపాధ్యాయులతో ల్యాబ్ లో ఉన్న టెలిస్కోప్ మరియు పలు రకాల ప్రయోగాలు, గురించి ఏ విధంగా ఈ లాబ్ ను ఉయోగించవచ్చు అన్ని విషయాలు ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు. ఆస్ట్రో ల్యాబ్ ద్వారా శాస్త్ర సాంకేతిక ప్రయోగాల గురించి అవగాహన కల్పించి వాటి గురించి పూర్తిగా విద్యార్థులు తెలుసుకొనే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అక్కడినుండి హెల్త్ కేర్ ల్యాబ్ మరియు ల్యాబ్ ను పరిశీలించింది. విద్యార్థులకు ల్యాబ్ లో అందుతున్న సదుపాయాల గురించి కోర్సు అయిపోయిన తర్వాత వారి సర్టిఫికెట్ గురించి అడిగి తెలుసుకుంది. అక్కడనుండి మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి భోజనం ఎలా ఉంది? భోజనం మంచిగానే ఉందా ఈరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..

# 908 కేజీల గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్, అక్టోబర్ 23:** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. 1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, 2 షేక్ సోహైల్, 3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు, శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు.

రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# రెండు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన మేరీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో మేరీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింలు పాల్గొన్నారు.

# వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ - 2026 అడ్మిషన్స్ ప్రారంభం



**హైదరాబాద్. అక్టోబర్ 23, 2025:** భారతదేశంలోని తొలి సృజనాత్మక విద్యకు అంకితమైన విశ్వవిద్యాలయం, వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి అండర్‌గ్రాడ్యుయేట్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ సంజయ్ గుప్తా తెలిపారు. ఉన్నత విద్యలో మార్గదర్శక సంస్థగా నిలిచిన వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్, ఆర్కిటెక్చర్, డిజైన్, ఫ్యాషన్, కమ్యూనికేషన్ డిజైన్, విజువల్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, మేనేజ్‌మెంట్ రంగాల్లో ప్రత్యేకత కలిగిన విస్తృత కోర్సులను అందిస్తుంది. 15కిపైగా ప్రత్యేక మార్గాల్లో విద్యార్థులు తమ సృజనాత్మక ఆసక్తిని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విజయవంతమైన కెరీర్‌గా మార్చుకునే అవకాశం పొందుతారని అన్నారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో సులభంగా వేగంగా ఉంటుంది. ప్రవేశాలు వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ 2026) ఆధారంగా ఉంటాయి, జనవరి 4, 2026న జరగనుంది. మూడు గంటలపాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షను అభ్యర్థులు ఇంటి నుండే రాయవచ్చు. ఇది సృజనాత్మక నైపుణ్యాలను అంచనా వేస్తుందన్నారు. కొన్ని కోర్సులు సి యు ఈ టి స్కోర్లను కూడా స్వీకరిస్తాయి. అదేవిధంగా, యు సిసి డి, సి ఈ ఈ డి, ఫలితాలను కూడా బి.డి ఈ సి, ఏం .డి ఈ సి ప్రవేశాల కోసం పరిగణనలోకి తీసుకుంటుంది. భాగస్వామ్య సంస్థలతో ఫలితాలను వెల్లడిస్తారని ప్రవేశాల సందర్భంగా, వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ సంజయ్ గుప్తా అన్నారు. "భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు తోడ్పడగల బలమైన ప్రతిభను అభివృద్ధి చేయడంలో వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ కట్టుబడి ఉందన్నారు . సమయానుగుణంగా సిలబస్‌ను అభివృద్ధి చేయడం, పరిశోధనా భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, పరిశ్రమతో సంబంధాలను మరింతగా పెంపొందించడం ద్వారా మా విద్యార్థులు మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలతో పాటు ప్రపంచం కోరుకునే సృజనాత్మకతను కూడా అభివృద్ధి చేసుకుంటున్నారు. కేవలం ఒక దశాబ్దంలోపే, ఈ విశ్వవిద్యాలయం పరిశ్రమ ధోరణులను ముందుగానే అంచనా వేసి, భవిష్యత్‌కు సిద్ధమైన నిపుణులను తయారు చేసే మార్గదర్శక పద్ధతులకు గుర్తింపు పొందింది. దరఖాస్తులు ప్రారంభమయ్యాయి అభ్యర్థులు డిసెంబర్ 30, 2025లోపు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించబడింది.

# విద్యా నిధి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం విరాళం



**మహబూబ్ నగర్ అక్టోబర్ 23(వృదయం ప్రతినిధి)** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో విద్యా నిధికి 27 ప్రభుత్వ శాఖల అధికారులు నుండి సేకరించిన7 లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అందజేశారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తన మొదటి నెల జీతం లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ కి అందజేశారు. టి.జి.ఓ ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ టి.జి.ఓ తరపున తమ వంతుగా మంచి సంకల్పం తో శాసన సభ్యులు విద్య అభివృద్ధికి ఏర్పాటు చేసిన విద్యానిధికి తమ వంతుగా 7,50,000 రూ.ల చెక్కును అంద చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య నుండి లెక్చరర్లు,ప్రిన్సిపాల్ లు 2,50,000 రూపాయలు,ఇరిగేషన్ శాఖ నుండి అధికారులు 1,25,000 రూ.లు,వైద్య ఆరోగ్య శాఖ నుండి 87,000 రూ.లు, మిషన్ భగీరథ నుండీ 81,000 రూ.లు,వెటర్నరీ శాఖ నుండి 50,000 రూ.లు,వ్యవసాయ శాఖ నుండి 40,000 రూ లు, సహకార శాఖ నుండి 16,000 రూ లు అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.జి. ఓ) సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్,టి.జి. ఓ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,కార్యదర్శి వర ప్రసాద్,ట్రెజరర్ టైటస్ పాల్,ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్,డా.శశి కాంత్,జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, ఏ.టి.ఓ తానాజీ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ ,వ్యవసాయ శాఖ ఏ.డి.రామ్ పాల్,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ మండల మాలాధారణ స్వీకరణ



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 23(వృదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రానికి చెందిన భక్తులు, యువత గురువారం నాడు ఉమామహేశ్వరంలో గురుస్వామి జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో మండల హనుమాన్ దీక్ష మాలాధారణ స్వీకరించారు. హనుమాన్ స్వాములు రాంబంటు సన్నిధిలో భక్తిశ్రద్ధలతో మండలం రోజులు హనుమంతునికి ప్రత్యేక దీక్షాతో పూజలు చేయనున్నట్లు గురుస్వామి ఏం.బాలస్వామి తెలిపారు. ఈ దీక్షా కార్యక్రమంలో గురు స్వామి అయ్యప్ప రెడ్డి, స్వాములు ప్రశాంత్ , రాములు వెంకటేష్ శంకర్ వేణు ఇతర స్వాములు దీక్ష స్వీకరించారు.

## పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..



**కోదాడ అక్టోబర్ 23 (వృదయం)** మోతె మండల పరిధిలోని అన్నారిగూడెం చేను చలక సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, కిసాన్ కాంగ్రెస్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డిలు ప్రారంభించారు.పండించిన ప్రతీ గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేను చలక మోహన్ రావు మరియు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## కిసాన్ కాపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి..

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట అక్టోబర్ 23 (వృదయం)** సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల మంజిత్ కాటన్ ఫ్యాక్టరీ నీ గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సందర్శించారు. మ్యాచర్ మిషన్ తో పత్తి తేమ శాతాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులు పత్తిని గ్రామంలో ఆరబెట్టి ఫ్యాక్టరీకి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.కిసాన్ కాపాస్ యాప్ ద్వారా రైతులు గ్రామాలవారీగా స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు బస్సులు నడపాలని విద్యార్థుల ధర్నా



**అక్టోబర్ 23 వృదయం ప్రతినిధి బొల్లారం మున్సిపాలిటీ** ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడ నుంచి ఉదయం సమయంలో అదనంగా బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థులతో కలిసి స్థానికుల ఆందోళన నిర్వహించారు. ఉదయం సమయంలో కేవలం మూడు బస్సులు మాత్రమే రావటడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు. ఆర్టీసీ అధికారులు రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉదయం సమయంలో నడిచే బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. అకస్మాత్తుగా ధర్నాకు దిగడంతో పోలీసులు సమస్య పరిష్కారం కోసం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

## మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన క్లాస్మేట్స్

### లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత



**వెల్దండ అక్టోబర్ 23 (వృదయం ప్రతినిధి)** మండల కేంద్రానికి చెందిన సిమ్ముల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో 1992 బ్యాచ్‌కి చెందిన క్లాస్మేట్స్ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం తోటి తరగతి విద్యార్థులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఒక లక్ష రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు శ్రీనివాస్ రెడ్డి భార్యకు అందజేశారు.

# సీనియర్ సిటిజన్ల హక్కుల రక్షణకు కృషి...

**- సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



జగిత్యాల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో టాస్కా జిల్లా స్థాయి సమావేశం జరిగింది ఈసందర్భంగా సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ కి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన రిటైర్డ్ తహసీల్దార్ పి హన్మంత్ రెడ్డి లకు పౌర సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు ఆ కమిషన్ చైర్మన్ గా తమ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ను నియమించాలన్నారు వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ఉద్యోగుల వేతనాలలో నుంచి ప్రతి నెల 10శాతం మినహాయించి ఆ తల్లిదండ్రులకు అందజేసేలా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండీ యాకూబ్ కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు కే సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, బీసీ మహిళా జేఏసి అధ్యక్షురాళ్లు కస్తూరీ శ్రీమంజరి గంగం జలజ సీనియర్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి బి కరుణ మండల అధ్యక్షురాలు రాధ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల ఆంజనేయులు మైనారిటీ నేతలు జాఫర్ యాకూబ్ హుస్సేన్ సయ్యద్ యూసుఫ్ వజీర్ ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు 37వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ముందుగా 38వ వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగానే జగిత్యాలకు 50 కోట్ల నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు మోతే మూల వాడ ప్రాంతంలో మహిళ సంఘం భవనానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని జగిత్యాల పట్టణాన్ని సుందరంగా మార్చడంలో మహిళలు ప్రజల పాత్ర కీలకం తడి పొడి చెత్త సేకరణ లో మున్సిపల్ కార్మికులకు ప్రజల సహకారం అందించాలన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ఇందిరమ్మ ఇండ్లు 200 కోట్ల తో నూతన ఆసుపత్రి కి నిధుల మంజూరు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని పేదల ప్రజల పక్షాన అండగా ఉంటానని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డిఈ ఆనంద్ ఏఈ అనిల్ టిపిఎస్ శ్రీకర్ మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ సంధ్య కిషోర్ మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ పోతునుక మహేష్ రాజు వెన్నెల నరేందర్ భరత్ ఓం ప్రకాష్ దాసరి సుభాష్ అజీజ్ అనిల్ ఆడేపు సత్యం చారి మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు...

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి...**

**- రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు...**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు కథలాపూర్ మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈసందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు మొక్కజొన్న క్వింటాలకు 2400 మద్దతు ధర ఉందని వరి ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయల మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు నూతన రేషన్ కార్డులు జారీ చేశామని ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్ రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చేదలు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్య తరగతి ప్రజలకు అండ...

**- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది...**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి అక్టోబర్ 23 (వుదయం విలేఖరి) అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు మెట్ పల్లి పట్టణ వెంకట్ రెడ్డి గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 46 లక్షల 90 వేల 500 రూపాయల విలువ గల 139 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల నియోజకవర్గ వివిధ హోదాల నాయకులు కార్యకర్తల తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని గడిచిన 20 నెలల వ్యవధిలో సుమారు 4 కోట్ల 70 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రి లో చేరి వైద్యం నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి కావున ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నీ వర్గాల ప్రజలను అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్కరణలో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం




కోరుట్ల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్కరణలో (పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలుపై పోలీస్ శాఖ పనితీరు వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం పోలీస్ లాకప్ ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం సీసీ కెమెరాలు పనితీరు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం రన్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు డయల్ 100 సేవలు రిసెప్షనిస్ట్ పనితీరు 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని పాత నేరస్తులను గుర్తు పట్టడానికి ఫింగర్ ప్రింట్స్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై పోలీసు ఆయుధాల పనితీరు సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి భరోసా సెంటర్ షీ టీం పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి అదే ప్రజలకు శాంతిభద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది దాని పని విధానం ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైలు పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి రత్నాకర్ రావు ప్రియ శిష్యుడు తేలు రాములు నాయకులు కొమ్ముల భూమ రెడ్డి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు అనంతరం పాము కాటుకు గురై హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్త దానవేని మధును కృష్ణారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి కోరుట్ల యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఇంద్రాల హరీష్ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టుకు సహదేవ్ జనార్ధన్ జగదీష్ సైదు గంగాధర్ ఇంద్రాల అశోక్ తెలు రాజు కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్ల ను టెట్ మినహాయించాలి...

**- పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**



జగిత్యాల అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి) విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 (2) ను సవరించి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు గురువారం పెగడపెల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతికేపల్లి లో ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లాడి భారతి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం అమలు కాకముందు 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని సవరించాలని వారు కోరారు ఈ సందర్భంగా భారతి సేవలను కొనియాడారు అనంతరం భారతిని సన్మానించారు ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి సులోచన పెగడపెల్లి ప్రధానోపాధ్యాయులు లలిత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాణి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునీందర్ శ్రీధర్ పంచాయతి రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రమేష్ నరేష్ మంజుల తదితరులు పాల్గొన్నారు.